సాక్షి
కర్నూలు
ఆదివారం । 19 । నవంబర్ । 2023



అన్నదాన పథకానికి విరాళం

శ్రీశైలంటెంపుల్: దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి చీరాలకు చెందిన బి.రవికుమార్ రూ.1,01,016 విరాళంగా అందజేశారు. దాతను జ్ఞాపికతో సత్కరించారు.



మహానందిలో సందడి

మహానంది: కార్తీకమాసం, శనివారం వీకెండ్ కావడంతో మహానంది ఆలయం భక్తులతో కళకళలాడింది. భక్తులు స్థానిక కోనేరుల్లో స్నానాలు ఆచరించి స్వామిఅమ్మ వార్లను దర్శించుకున్నారు.



అలరించిన నృత్య ప్రదర్శన

శ్రీశైలంటెంపుల్: కార్తీక ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం దేవస్థానం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాకారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

న్యూస్‌రీల్

రూ.35.52 కోట్లతో కొత్త రోడ్లు

కర్నూలు(అర్బన్): ప్రధానమంత్రి గ్రామీణ్ సడక్ యోజన(పీఎంజీఎస్‌వై)-3 బ్యాచ్-1 కింద 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడి కర్నూలు జిల్లాలో రూ.35.52 కోట్లతో కొత్తగా ఆరు రోడ్లు, రెండు హైలెవెల్ బ్రిడ్జీలను నిర్మించేందుకు పాలనా అనుమతులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించి ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బి.రాజశేఖర్ జీఓఆర్‌టీ నెం.788 జారీ చేసినట్లు పీఆర్ ఎస్‌ఈ కే సుబ్రమణ్యం తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో ఈ పనులను ప్రారంభించేందుకు టెండర్లను కూడా ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

రేపు కలెక్టరేట్‌లో స్పందన

కర్నూలు(సెంట్రల్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా ఈ సోమవారం ఉదయం 10 నుంచి 2 గంటల వరకు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజల నుంచి వినతులను స్వీకరించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల, డివిజన్, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా స్పందన కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేసీకి 2,265 క్యూసెక్కుల నీరు

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్ నుంచి కేసీ కాల్వకు నీటి విడుదల కొనసాగుతోంది. శనివారం 2,265 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఇన్ ఫ్లో నిలిచిపోయిందని, డ్యాంలో 1.20 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు.

నేడు వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్

- స్టేడియంలో బిగ్ స్క్రీన్ ఏర్పాటు

కర్నూలు(టౌన్): వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఇండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగనుంది. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్న ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో అధికారులు బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు, క్రికెట్ అభిమానులు విశాలమైన స్థలంలో లైవ్ మ్యాచ్‌ను ఉచితంగా చూసే వీలు కల్పించారు. ఆసక్తి కలిగిన క్రికెట్ అభిమానులు మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమయ్యే మ్యాచ్‌ను వీక్షించవచ్చని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కె.దేవేందర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీశైలం నుంచి బెంగళూరుకు నాన్ ఏసీ స్లీపర్‌బస్

ఆత్మకూరు: శ్రీశైల మహాక్షేత్రం నుంచి బెంగళూరుకు 30 బెర్త్‌ల నాన్ ఏసీ స్లీపర్ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు ఆత్మకూరు డిపో మేనేజర్ మహేంద్రుడు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ బస్సు ప్రతి రోజు శ్రీశైలంలో మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమై ఆత్మకూరుకు రాత్రి 7.30కు, కర్నూలుకు రాత్రి 9 గంటలకు చేరుకుని బెంగళూరుకు వెళ్తుందన్నారు. శ్రీశైలం నుంచి బెంగళూరుకు అప్పర్ బెర్త్‌లో పెద్దలకు చార్జీ రూ.1,370, పిల్లలకు రూ.1,030, ఆత్మకూరు-బెంగళూరుకు పెద్దలకు రూ.1,000, పిల్లలకు 750, కర్నూలు నుంచి పెద్దలకు రూ.850, పిల్లలకు రూ 640 చొప్పున చార్జీ ఉంటుందన్నారు. వివరాలకు 9381980257ను సంప్రదించాలన్నారు.

సామాజిక ప్రభంజనం

ఎటు చూసినా జనం.. హోరెత్తిన 'జగన్' నినాదం.. సామాన్యుడికి వైఎస్సార్‌సీపీ జెండా ఇచ్చిన ధైర్యం.. వెరసి సామాజిక ప్రభంజనం.. 'సాధికార' చైతన్యం.. ఇందుకు శనివారం పత్తికొండ పట్టణం వేదికైంది. తరలివచ్చిన మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించారు. చంద్రబాబు ఓటు రాజకీయాలను నమ్మొద్దని సూచించారు. సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

- వైఎస్సార్‌సీపీ బస్సు యాత్రకు భారీగా తరలివచ్చిన జనం
- జై జగన్ నినాదాలతో హోరెత్తిన పత్తికొండ
- ప్రభుత్వం చేసిన మేలును వివరించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు
- భవిష్యత్తు మరింత బాగుండాలంటే మళ్లీ జగన్‌ను గెలిపించాలని విన్నపం



బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన జనం



మోటారు సైకిల్ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కర్నూలు(రాజ్‌విహార్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర శనివారం పత్తికొండ పట్టణంలో విజయవంతమైంది. ఉదయం 11 గంటలకు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి బస్సు యాత్ర ప్రారంభమైంది. భారీగా తరలివచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య యాత్ర ఎంతో ఉత్సాహంగా సాగింది. ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, పార్టీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మాజీ ఎంపీ బుట్టా రేణుక, పార్టీ నేత చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి తదితరులు బస్సు టాప్‌పైకి ఎక్కి రోడ్డు పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ వచ్చారు. దారికి ఇరువైపులా మిద్దెలు, మేడలు ఎక్కిన ప్రజలు నాయకులు అభివాదానికి ప్రతిగా చేతులు ఊపారు. సామాన్య ప్రజలు సైతం వైఎస్ఆర్‌సీపీ జెండా ఎత్తుకొని వీధుల్లో తిరగడం ఎంతో ఆకర్షణగా నిలిచింది. పట్టణంలోని గుత్తి టర్నింగ్ సర్కిల్ వరకు యాత్రను నిర్వహించి అక్కడ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభకు ముందు దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జోష్ నింపిన ప్రసంగాలు..

బస్సు యాత్ర సందర్భంగా పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ద్విచక్ర వాహనాలపై ఎంతో ఉషారుగా, ఈలలు వేసుకుంటూ 'జై జగన్' అంటూ నినాదాలు చేస్తూ సభా స్థలికి చేరుకున్నారు. బహిరంగ సభలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతల ప్రసంగాలు ప్రజల్లో జోష్‌ను నింపాయి. టీడీపీ అధినేత చంద్రబాబు 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఏమీ చేయకపోకపోగా అవమానాలు, హేళనకు గురి చేశారని, టీడీపీ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చారని, అణగారిన వర్గాలకు పదవుల అప్పగించి సమాజంలో వారికి గుర్తింపు ఇచ్చారని తెలిపారు. పేదల బతుకులు మారేందుకు సీఎం జగన్ చేసిన, చేస్తున్న కృషి వివరించారు. పత్తికొండలో చెరువులకు నీరు, రెవెన్యూ డివిజన్, పోలీసు సబ్ డివిజన్ ఏర్పాటు వంటివి ఎన్నో రకాలు మేలును నేతలు వివరించగా 'అవును.. నిజమే కదా' అంటూ ప్రజలు చర్చించుకుంటూ కనిపించారు. భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ టీడీపీ నేతలు మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని, భవిష్యత్తు మరింత బాగుండేందుకు మళ్లీ జగన్‌ను గెలిపించాలని నాయకులు విన్నవించారు. బస్సు యాత్రలో గొరయ్యల ప్రదర్శన ఆకట్టుకుంది. సీఎం వైఎస్ జగన్ చేసిన చేసిన మేలును వివరిస్తూ కళాకారులు పాడిన పాటలు అలరించాయి.



బస్సు యాత్రలో మంత్రులు అంజాద్‌బాషా, ఆదిమూలపు సురేష్, గుమ్మనూరు జయరాం, పార్టీ జిల్లా అధ్యక్షుడు రామయ్య, ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే శ్రీదేవి తదితరులు (ఇన్‌సెట్‌లో) మంత్రి ఉషశ్రీ చరణ్

పత్తికొండపై సీఎం జగన్‌కు ప్రేమ ఎక్కువ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పత్తికొండ పట్ల ప్రేమ ఎక్కువ. నాడు ఇక్కడి నుంచే తొలి అభ్యర్థి ప్రకటన చేశారు. ఇప్పుడు కర్నూలు జిల్లాలో తొలి సామాజిక సాధికార యాత్ర ఇక్కడే పెట్టారు. ఇటీవలే రెండు సార్లు వచ్చిన ఆయన పత్తికొండ ప్రజల సాగు, తాగునీటి సమస్యలు తీర్చేందుకు 70 చెరువులకు నీళ్లిచ్చారు. 2014-19 మధ్య స్థానిక ఎమ్మెల్యేగా, రెవెన్యూ మంత్రిగా ఉన్న కేఈ కృష్ణమూర్తి చేయలేనిది పత్తికొండకు రెవెన్యూ డివిజన్ ఇచ్చారు. పోలీసు సబ్ డివిజన్ చేశారు. ఇక్కడ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఎంపీటీసీలుగా, ఎంపీపీలుగా, జెడ్పీటీసీలుగా, పార్టీ నాయకులుగా పదువులు కట్టబెట్టారు. ఇలాంటి అన్న కోసం మనం తోడుగా నిలవాలి. ఇతరుల మాటలు నమ్మి మోసపోకుండా వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీని గెలిపించుకుందాం.

– కంగాటి శ్రీదేవి, ఎమ్మెల్యే, పత్తికొండ



వైఎస్సార్‌సీపీ జెండా పట్టిన అభిమాని

పేదల రాజ్యం తెచ్చిన నాయకుడు జగన్

రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు పదవులు ఇచ్చి, పేదల రాజ్యం తెచ్చిన నాయకుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి. శతాబ్దాల అగ్రవర్ణాల పాలనలో మన బతుకులో ఎంతో వెనుకబడ్డాయి. ఈ నాలుగున్నరేళ్లలో మనకు పదవులు ఇచ్చి బతుకులు మార్చిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్. మన కోసం పనిచేసే ఇలాంటి నాయకుడికి మనం వెన్నుదన్నుగా ఉండాల్సిన సమయం ఆసన్నమైంది. వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.

– ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్

అణగారిన వర్గాలను అక్కున చేర్చుకున్నారు

రాష్ట్రంలో అణగారిన వర్గాలను అక్కున చేర్చుకున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్. బడుగు బలహీన వర్గాలకు చట్ట సభలతో పాటు స్థానిక సంస్థల్లో 60శాతం వరకు అవకాశాలు ఇచ్చారు. ఓసీ స్థానాల్లోనూ పదవులు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కింది. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 14 స్థానాలు గెలిపించి కానుకగా ఇద్దాం.

– బీవై రామయ్య, కర్నూలు నగర మేయర్

గౌరవంగా తిరిగేలా చేశారు

సమాజంలో చిన్న చూపుతో అణగారిపోయిన బడుగు బలహీన వర్గాలకు పదువులు ఇచ్చి సమాజంలో గౌరవంగా తిరిగేలా చేసిన నాయకుడు సీఎం జగన్. పదవులే కాదు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పిల్లల తల రాత మార్చేందుకు విద్యకు కోసం అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎన్నో అవకాశాలు కల్పించారు. గుర్తింపు తీసుకొచ్చారు. – డాక్టర్ మధుసూధన్, ఎమ్మెల్సీ.

యాదవులను చట్ట సభలకు పంపారు

రోజువారీ పనులు చేసుకుంటూ జీవించే యాదవుల ను చట్ట సభలకు పంపి, తమ సమస్యలు చెప్పుకునేలా అవకాశం కల్పించిన నేత సీఎం జగన్. గతంలో మన పిల్లలకు ఉన్నత చదువులు అందేవి కావు. కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజులు కట్టలేక ప్రభుత్వ పాఠశాలకు పంపితే వసతులు ఉండేవి కావు. కానీ నేడు అన్ని సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు పెంచి అడ్మిషన్లు లేవు అనే పరిస్థితి తీసుకురావడం ఓ చరిత్ర.

– రమేష్ యాదవ్, ఎమ్మెల్సీ

కుల గణనతో బీసీల బతుకుల్లో మార్పు

కుల గణన కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దీనికి శ్రీకారం చుట్టారు. ఏ కులంలో ఎంత మంది ఉన్నారో స్పష్టమైతే వారికి అందాల్సిన లబ్ధి, చేయాల్సిన మంచి, ఇవ్వాల్సిన వాటా తెలుస్తుంది. దీంతో బీసీల బతుకులు మారుతాయి. ఇప్పటికే బడుగు, బలహీన వర్గాలకు ఏ ప్రభుత్వం చేయని మేలు వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం చేస్తోంది.

– బుట్టా రేణుక, మాజీ ఎంపీ.

బడుగుల జీవితాల్లో వెలుగు నింపిన జగన్

- విలేకరుల సమావేశంలో మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

కర్నూలు(రాజ్‌విహార్): బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం పత్తికొండలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు వచ్చిన ఆయన స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అణగారిని వర్గాలు ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు కల్పించిన నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లోని ప్రజలను సమాజంలో తలెత్తుకునేలా చేశారన్నారు. గత చంద్రబాబు పాలనలో ఎన్నో అవమానాలు, హేళనలు ఎదుర్కొన్న బడుగు బలహీన వర్గాలను నా వాళ్లు అని అక్కున చేర్చుకున్న నేతగా వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారన్నారు. కేవలం ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కాని హామీలతో చంద్రబాబు అణగారిని వర్గాలను మోసగించాడన్నారు. ఓటు బ్యాంకు మాటలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక విస్మరించడం ఆయనకు పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్రంలో 70శాతం మంది బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే పదవులు దక్కాయన్నారు. స్థానిక సంస్థలతో పాటు నామినేటెడ్ పదవుల్లో 50శాతం అవకాశం కల్పించాలని చట్టం చేసిన ప్రభుత్వం.. ఓసీ స్థానాల్లోనూ పదువులు ఇచ్చి చరిత్ర సృష్టించడం వైఎస్సార్‌సీపీ గొప్పతనమన్నారు.

పత్తికొండలో నీటి సమస్యకు చెక్

ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. నియోజకవర్గంలో 70 చెరువులకు నీరిచ్చి ఇక్కడి ప్రజల కష్టాలు తీర్చారన్నారు. డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మంత్రి గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, పార్టీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య, ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్, ఎమ్మెల్సీ మధుసూదన్, మాజీ ఎంపీ బుట్టా రేణుక పాల్గొన్నారు.

వచ్చే నెల 15 నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

- స్పోర్ట్స్ కిట్లను పరిశీలించిన కలెక్టర్ సృజన

కర్నూలు (టౌన్): డిసెంబర్ 15 నుంచి వచ్చే ఏడాది జనవరి 21 వ తేదీ వరకు గ్రామ సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన తెలిపారు. స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియానికి చేరుకున్న స్పోర్ట్స్ కిట్లను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని పోటీలను విజయవంతంగా నిర్వహించాలని స్పోర్ట్స్ అథారిటీ సీఈఓ రమణను ఆదేశించారు. సీఈఓ బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, క్రికెట్‌లకు సంబంధించిన కిట్లు కర్నూలుకు చేరుకున్నాయని, వీటి నాణ్యతను పరిశీలించేందుకు 10 మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలోని 672 సచివాలయాల్లో 211 వార్డు, 461 గ్రామ సచివాలయాల్లో క్రీడా పోటీలు ఉంటాయని తెలిపారు. వచ్చే సోమవారం నాటికి క్రీడా పోటీల షెడ్యూల్‌ను అందజేస్తామని చెప్పారు.



స్పోర్ట్స్ కిట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సృజన

ఎమ్మిగనూరులో గద్వాల కాటన్ చీరల ఉత్పత్తి

కర్నూలు(అగ్రికల్చర్): ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో గద్వాల కాటన్ చీరలు కూడా ఉత్పత్తి చేస్తున్నట్లు సెక్రటరీ వెంకటేశ్వరరావు తెలిపారు. 2022లో 5 మగ్గాలతో ఉత్పత్తిని ప్రారంభం కాగా.. ఇప్పుడు 25 మగ్గాలకు చేరిందన్నారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లోని చేనేత, జౌళిశాఖ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ 2021 వరకు కేవలం పంచలు, టువాళ్లు, దోమ తెరలు, బెడ్‌షీట్లు, దు ప్పట్లు తదితరాలు మాత్రమే ఉత్పత్తి చేశామన్నారు. మొదటిసారిగా గద్వాల కాటన్ చీరల ఉత్పత్తి చేపట్టామని, వీటికి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. కాటన్ చీరల్లో సీకో చీరలు, ప్లెయిన్ బుట్టా చీరలు, కడ్డీ చీరలు, కుట్టు చీర లు ఉత్పత్తి చేస్తున్నామని, వీటిని ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘం డిపోల్లోనే విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. సంఘం ఉత్పత్తి చేసే చేనేత వస్త్రాల ద్వారా 2022-23లో రూ.2.30 కోట్ల టర్నోవర్ ఉందన్నారు.

కేసీలో విద్యార్థి మృతదేహం లభ్యం



పవన్‌కుమార్ మృతదేహం

కర్నూలు: స్థానిక వినాయక ఘాట్ వద్ద కేసీ కాలువలో గల్లంతైన రాంపోగు పవన్ కుమార్ (15) మృతదేహం బయటపడింది. జొహరాపురం వద్ద కేసీ కెనాల్ నీటిలో తేలియాడుతుండగా తల్లి దానమ్మ గుర్తించి మూడో పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. కాగా మరో విద్యార్థి సాయిచరణ్ మృతదేహం కోసం కుటుంబ సభ్యులతో పాటు పోలీసులు గాలిస్తున్నారు.

మైనారిటీలకు పీఎం విశ్వకర్మ రుణాలు

కర్నూలు(అర్బన్): జిల్లాలో చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న మైనారిటీలకు (ముస్లిం, దూదేకుల, క్రిస్టియన్, మైనారిటీస్) ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద రుణాలను అందించనున్నట్లు మైనారిటీ కార్పొరేషన్ ఈడీ ఎస్ సబీహా పర్వీన్ తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఈ పథకానికి వడ్రంగి, స్వర్ణకారులు, శిల్పాలు, విగ్రహాలు, చేపల వలలు తయారు చేసే వారు, బుట్టలు, చాపలు, మట్టిపాత్రలు చేసే వారు, దోభీ, టైలర్, చెప్పులు కుట్టే వారు, తాపీ కార్మికులు, క్షురకులు, బొమ్మలు, పూల దండలు, పడవలు, ఇంటి తాళాలు తయారు చేసే వారు అర్హులన్నారు. వివరాలకు 9849901149, 9848864449, 7981848050, 08518 277153 నంబర్లలో సంప్రదించాలన్నారు.

జేజేఎం పనులకు పుష్కలంగా నిధులు

- జీడీపీ నీటితో కోడుమూరు ప్రజల దాహార్తి తీరుస్తాం
- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- వాడీవేడిగా సాగిన జెడ్పీ సర్వసభ్య సమావేశం
- హాజరైన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు ఆర్థర్, బిజేంద్రారెడ్డి





మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, చిత్రంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తదితరులు, హాజరైన జెడ్పీటీసీ సభ్యులు

కర్నూలు(అర్బన్): జలజీవన్ మిషన్(జేజేఎం) కింద చేపట్టే పనులకు నిధులు పుష్కలంగా ఉన్నాయని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. నంద్యాల, కర్నూలు జిల్లాల్లో ఈ పథకం కింద పనులు చేపట్టేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తి ఉన్న వారిని, కాంట్రాక్టర్లను టెండర్లలో పాల్గొనేలా స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని సూచించారు. కాంట్రాక్టర్లు ముందుకు రాని పక్షంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్లను కోరారు. శనివారం స్థానిక జెడ్పీ సమావేశ భవనంలో చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మంత్రి బుగ్గనతో పాటు నందికొట్కూరు, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేలు తొగురు ఆర్థర్, గంగుల బిజేంద్రారెడ్డి, కర్నూలు, నంద్యాల కలెక్టర్లు డాక్టర్ గుమ్మళ్ల సృజన, డాక్టర్ మనజీర్ జిలానీ శామూన్, నంద్యాల జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ జి నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ ఐవి సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ మాట్లాడుతూ.. జేజేఎం పనులు నత్తనడకన సాగుతున్నాయని సమావేశం దృష్టికి తీసుకురాగా మంత్రి బుగ్గన పై విధంగా వ్యాఖ్యానించారు.

ఎల్ఎల్‌సీ నుంచి గాజులదిన్నెకు నీరు

నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో తాగునీటి ఎద్దడి నెలకొనిందని జెడ్పీటీసీ సభ్యుడు బి రఘునాథరెడ్డి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. హెచ్ఎన్ఎస్ఎస్ నీటిని గాజులదిన్నె ప్రాజెక్టుకు విడుదల చేసి ఆ నీటిని హంద్రీకి వదిలితే సమస్య కొంతమేర పరిష్కారమవుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి బుగ్గన మాట్లాడుతూ ఇప్పటికే తుంగభద్ర దిగువ కాలువ నుంచి రోజుకు 200 క్యూసెక్కుల నీటిని గాజులదిన్నె ప్రాజెక్టుకు తీసుకుంటున్నామని, జీడీపీలో 2 టీఎంసీల నీటిని నిల్వ చేసి కోడుమూరు తాగునీటి అవసరాలు తీరుస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయశాఖపై జరిగిన చర్చలో మంత్రి బుగ్గన మాట్లాడుతూ కొన్ని నియమాల ప్రకారం ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిందని చెప్పారు. వర్షపాతం నమోదు, భూమిలో ఉండే తేమ తదితర నాలుగైదు అంశాల ఆధారంగా కరువు మండలాలను ప్రకటిస్తారన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మిగిలిన మండలాలను కూడా రెండో జాబితాలో కరువు మండలాలుగా ప్రకటించాలని జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు.

లేఅవుట్ల మార్పునకు పరిశీలించండి

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జగనన్న కాలనీలకు సంబంధించిన లే అవుట్‌లు దూరంగా ఉండడం వల్ల గృహాలు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదని పలువురు జెడ్పీటీసీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కోడుమూరులో 1,140 ఇళ్లు మంజూరయ్యాయని, లే అవుట్ దూరంగా ఉండడం వల్ల లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోలేరని జెడ్పీటీసీ సభ్యుడు.. మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలపై స్థానిక తహసీల్దార్లతో మరోసారి స్థలాలను పరిశీలించి ఆయా లే అవుట్‌లను మార్చేందుకు అవకాశం ఉందా లేదా అనే విషయాలను పరిశీలించాలని కలెక్టర్లను కోరారు. గృహ నిర్మాణాల్లో ఎక్కువ శాతం మిస్‌మ్యాచింగ్ జరుగుతోందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి చెప్పారు.

పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశాలపై దృష్టి పెట్టండి

మండల పరిషత్ అధ్యక్షులను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి కమిటీకి చైర్మన్‌లుగా నియమించినా ఇంతవరకూ ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదని కర్నూలు ఎంపీపీ వెంకటేశ్వరమ్మ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పీహెచ్‌సీ స్థాయిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలను వెంటనే నిర్వహించాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రామగిడ్డయ్యను ఆదేశించారు.

☛ సమావేశం ప్రారంభంలో కల్లూరు జెడ్పీటీసీ ఆళ్ల ప్రభాకర్‌రెడ్డి అకాలమరణం పొందిన సందర్భంగా మంత్రి బుగ్గన, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, రెండు జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

☛ సమావేశం చివరలో జిల్లా పరిషత్ పాత భవనాన్ని వారసత్వ సంపదగా గుర్తించి పర్యాటక శాఖకు లీజుకు ఇవ్వడం కోసం తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

క్లుప్తంగా

26న అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసు

నంద్యాలటౌన్: నంద్యాల నుంచి అరుణాచల క్షేత్రానికి ఈ నెల 26వ తేదీన ప్రత్యేక సూపర్ లగ్జరీ సర్వీసు ఏర్పాటు చేశామని నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధరరావు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పౌర్ణమికి ప్రయాణికుల సౌకర్యార్థం అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నామన్నారు. ఈ సర్వీసు ఆదివారం ఉదయం 6 గంటలకు నంద్యాల నుంచి బయలుదేరి కాణిపాకం మీదుగా రాత్రికి అరుణాచలం చేరుకుంటుందన్నారు. మరుసటి రోజు సోమవారం సాయంత్రం అరుణాచలం నుంచి బస్సు బయలుదేరి వేలూరు మీదుగా నంద్యాల చేరుకుంటుందన్నారు. కాణిపాకం, వేలూరు స్వర్ణదేవాలయాల్లో ప్రయాణికులు భక్తులు దర్శనం చేసుకోవడానికి వీలుగా బస్సును ఆయా క్షేత్రాల్లో నిలుపుతామన్నారు. ఈ సర్వీసుకు చెందిన టికెట్లను బస్టాండ్ లోని రిజర్వేషన్ కౌంటర్, apsrtconline.inలో బుక్ చేసుకోవచ్చని సూచించారు.

నిజాయితీ చాటుకున్న మల్లేష్



నగదును సమీర్‌కు అందజేస్తున్న మల్లేష్

ఎమ్మిగనూరురూరల్: తనకు దొరికిన నగదును బాధితుడికి అందజేసి కె. తిమ్మాపురం గ్రామానికి చెందిన మల్లేష్ నిజాయితీ చాటుకున్నాడు. సొంతం పని నిమిత్తం ఆదోని ఐసీఐసీఐ బ్యాంకుకు వెళ్లిన మల్లేష్‌కు ఒక కవరు కనిపించింది. దానిని తీసి చూడగా అందులో రూ.68,200 నగదుతో పాటు మంత్రాలయం మండలం మాధవరానికి చెందిన చికెన్ సమీర్ పేరు, ఫోన్ నంబర్ ఉంది. ఎమ్మిగనూరుకు వచ్చిన మల్లేష్ కవరులో ఉన్న ఫోన్ నంబర్‌కు కాల్ చేసి విషయాన్ని చెప్పాడు. మల్లేష్ ఉన్న చోటుకు వెళ్లి పోగొట్టుకున్న నగదు సమీర్ తీసుకున్నాడు. దొరికిన నగదును నిజాయితీగా అందజేసిన మల్లేష్‌ను సమీర్ స్నేహితులతో పాటు, తిమ్మాపురం గ్రామస్తులు అభినందించారు.

జూదంపై ఉక్కుపాదం

ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి

బొమ్మలసత్రం: నంద్యాల నూతన జిల్లాగా ఏర్పాటైనప్పటి నుంచి జూదంపై ఉక్కుపాదం మోపామని ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన దాడుల్లో పేకాటరాయుళ్ల ఆటకట్టించామన్నారు. జిల్లాలో ఇప్పటికే నమోదైన 146 కేసుల్లో 641 మందిని అరెస్ట్ చేశామన్నారు. ఈ దాడుల్లో రూ.38,14,997 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- డీఈఓ డాక్టర్ రంగారెడ్డి
- ఘనంగా ఎస్‌జీఎఫ్ రగ్బీ పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రంగారెడ్డి



అతిథులకు గౌరవ వందనం సమర్పిస్తున్న వివిధ జిల్లాల క్రీడాకారులు

కర్నూలు (టౌన్): క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రంగా రెడ్డి అన్నారు. స్థానిక ఆదర్శ విద్యా సంస్థల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి రగ్బీ అండర్-14 బాలబాలికల పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ వైవిధ్యమైన రగ్బీ గేమ్ మన రాష్ట్రంలో అనతికాలంలోనే ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తుండటం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి లక్ష్మయ్య, రాష్ట్ర రగ్బీ సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, పోటీల పరిశీలకులు గణేష్, ఆదర్శ విద్యా సంస్థల వ్యవస్థాపకులు తిమ్మయ్య, జిల్లా పీఈటీల సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, స్కూల్‌గేమ్స్ సహాయ కార్యదర్శి ఎండీ బాషా పాల్గొన్నారు. అంతకు ముందు దిన్నెదేవరపాడు ఏపీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. వివిధ జిల్లాల క్రీడాకారులు అతిథులకు గౌరవ వందనం సమర్పించారు.

నేటి రగ్బీ విజేతల వివరాలు

బాలికల విభాగంలో తూర్పు గోదావరి జిల్లాపై 5-0 స్కోర్‌తో నెల్లూరు జట్టు, పశ్చిమ గోదావరి జిల్లా జట్టుపై 10-05 స్కోర్‌తో శ్రీకాకుళం జట్టు, విశాఖపట్నం జట్టుపై 5-0 స్కోర్‌తో కర్నూలు జట్టు, గుంటూరు జిల్లా జట్టుపై 5-0 స్కోర్‌తో ప్రకాశం జిల్లా జట్టు, కడప జిల్లా జట్టుపై 5-0 స్కోర్‌తో అనంతపురం జట్టు విజయం సాధించాయి.

బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా జట్టుపై 15-0 స్కోర్‌తో కర్నూలు జట్టు విజయం సాధించింది. పశ్చిమ గోదావరి జిల్లా జట్టుపై 25-0 స్కోర్‌తో నెల్లూరు జట్టు, కృష్ణా జిల్లా జట్టుపై 1-05 స్కోర్‌తో శ్రీకాకుళం జట్టు, చిత్తూరు జిల్లా జట్టుపై 10-05 స్కోర్‌తో తూర్పుగోదావరి జిల్లా జట్టు విజయం సాధించి లీగ్ పోటీల్లో ముందంజలో ఉన్నాయి.

బేతంచెర్లలో దొంగల హల్‌చల్

- ఎనిమిది దుకాణాల్లో చోరీ



చోరీ జరిగిన దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ శివశంకర్ నాయక్

బేతంచెర్ల: పట్టణంలోని అంగళ్ల బజారులోని 8 దుకాణాల్లో శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. వివరాల మేరకు.. అంగళ్ల బాజరులోని గుండా అశ్వర్థ నారాయణ జనరల్ స్టోర్, రమేష్, చంద్రమౌళి, మెడికల్ షాపు పుల్లయ్య, కూరగాయల మహబూబ్, మణికంట జనరల్ స్టోర్, సంచుల బాషా దుకాణం షట్టర్లు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. వంకధారి ప్రసాద్ షట్టర్ తెరుచుకోకపోవడంతో వదిలేసి వెళ్లారు. మిగతా దుకాణాల్లో నగదు అపహరించారు. వరుసగా ఉన్న ఈ దుకాణాల్లో ప్రణాళిక ప్రకారం చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. తెల్లవారుజామున 2 గంటల నుంచి 3 గంటల వరకు చోరీ జరిగినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. అయితే కొద్ది మొత్తంలో నగదు అపహరణకు గురైనట్లు సమాచారం. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శివ శంకర్ నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని దుకాణాలను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సత్తా చాటిన నంద్యాల క్రీడాకారుడు

నంద్యాల(న్యూటౌన్): ఆలిండియా మినీ అండర్-11 బ్యాడ్మింటన్ పోటీల్లో నంద్యాల క్రీడాకారుడు సత్తా చాటాడు. పట్టణంలోని క్రాంతినగర్‌కు చెందిన గౌతమి, రాజీవ్ దంపతుల కుమారుడు మహంకాళి జస్వంత్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపుతున్నాడు. ఈనెల 15 నుంచి 18 వరకు కోల్‌కత్తాలో జరిగిన 2వ ఆలిండియా మినీ అండర్-11 బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2023 పోటీల్లో విజేతగా నిలిచి ప్రశంసలు అందుకుంటున్నాడు. సింగిల్స్ విభాగంలో బంగారు పతకం, డబుల్ విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ కార్యదర్శి అంకమ్మ చౌదరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంశీధర్ శనివారం తెలిపారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికే మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.



ఆంగ్ల విద్య అందుతోంది



నా భర్త నేను కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాం. మాకు ముగ్గురు పిల్లలు. పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపి చదివించే స్థోమత మాకు లేదు. ముగ్గురు పిల్లలను అర్‌అర్ లేబర్ కాలనీలోని పురపాలక పాఠశాలలో చేర్పించాం. ప్రభుత్వం అమ్మ ఒడి పథకం కింద ప్రతి ఏటా రూ.15వేలు ఇస్తోంది. ఈ డబ్బులు పిల్లల చదువులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంతోపాటు పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్ల మాదిరి ఇంగ్లిషు చదువులు చెబుతున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి లేదు.

– భారతి, ఆదోని

ఎంతో మేలు చేశారు



మా గ్రామంలో బడి సరిగా ఉండేది కాదు. పిల్లలు హాలహర్వి, గూళ్యం గ్రామాలకు వెళ్లేవారు. జగనన్న సీఎం అయిన తర్వాత మా గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను నాడు-నేడు కింద అభివృద్ధి చేశారు. నా కొడుకు గాదిలింగప్ప ఇదే స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్నాడు. పుస్తకాలు, బ్యాగు, షూస్ అన్నీ ఇచితంగా ఇచ్చారు. అమ్మఒడి డబ్బులు అందించారు. నా కొడుకు బాగా చదువుతున్నాడు. జగనన్న మాలాంటి పేదలకు ఎంతో మేలు చేశారు. ఆయన చేసిన మేలును మరచిపోలేం.

– శ్రీనివాసులు, సిద్దాపురం, హాలహర్వి మండలం

Paper Publication
(Substituted Service)
FORM NO.14
[See Regulation 33 (2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street,
Daba Gardens, Visakhapatnam - 530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P.No.240 of 2023 in OA No.244 of 2018

Union Bank of India (Erstwhile Andhra Bank), Kandukur Branch, Prakasam District

Versus

M/s Nirmal Motors & Others

To

(CDR1) M/s. Nirmal Motors, Rep by its Sole Proprietor : Sri Kandra Hari Babu, S.No.179/A, Telecom Nagar, Ward No.87, Kurnool District.
(CDR 2) Sri Kandra Hari Babu, Sri K.Narasaiah, D.No.10-2-72, Chuttugunta, Anadapuram, Kandukuru.
(CDR 3) Smt.Kandra Subbalakshmi, W/o. Sri Kandra Hari Babu, D.No.10-2-72, Chuttugunta, Anadapuram, Kandukuru.
(CDR 4) Smt.Kandra Lakshmibayamma, W/o. Sri K.Naresh, D.No.10-2-72, Chuttugunta, Anadapuram, Kandukuru.
(CDR 5) Sri Kandra Narasaiah, S/o. K.Kondaiah, D.No.10-2-72, Chuttugunta, Anadapuram, Kandukuru.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM OA/244/2018 an amount of Rs.3,95,58,000/- (Rupees Three Crore Ninety Five Lakhs Fifty Eight THousands Only) along with pendentelite and future interest @ 12.55 % p.a. Compound Interest monthly w.e.f. 06-02-2018 till realization and costs has become due against you (Jointly and severally / Fully / Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 26/12/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay : -
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 07/11/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer